క్లుప్తంగా

రక్తదాన శిబిరానికి స్పందన



బ్లాడ్ బ్యాంక్ ప్రతినిధుల నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న జెడ్పీటీసీ అనంతరాజు

రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణలో సోమవారం తాలూకా కుంచిటి వక్కలిగ సంఘం అధ్యక్షుడు, జెడ్పీటీసీ సభ్యుడు బి.అనంతరాజు పుట్టినరోజు సందర్భంగా కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా కేంద్రం సంజీవని బ్లాడ్ బ్యాంక్ ప్రతినిధులు రక్తదాన శిబిరం నిర్వహించారు. మొత్తం 85 మంది రక్తదానం చేశారు. అనంతరం సంజీవని బ్లాడ్ బ్యాంక్ ప్రతినిధులు బి.అనంతరాజుకు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

కారు బోల్తా

సోమందేపల్లి: మండలంలోని చాలకూరు గ్రామ సమీపంలో కారు బోల్తా పడిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. పెనుకొండ వైపు నుంచి హిందూపురం వెళుతుండగా అదుపు తప్పి కారు బోల్తా పడింది. అయితే అందులో ఉన్న వారు సురక్షితంగా బయటపడ్డారు.ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

విద్యాభివృద్ధికి కృషి చేయండి



యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

గోరంట్ల: ప్రతి ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి శక్తి వంచనలేకుండా కృషిచేయాలని, విద్యారంగంలో గోరంట్ల మండలాన్ని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలపాలని ఎంఈఓ జాన్‌రెడ్డప్పతో పాటు గోపాల్ పేర్కొన్నారు. స్థానిక విద్యావనరుల కార్యాలయంలో సోమవారం యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రుపొందించిన 2024 నూతన సంవత్సర కాలెండర్ తో పాటు డైరీని ఆవిష్కరించారు. యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు మురళీ, నాయకులు నగేష్, కిష్టప్ప, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

ఇస్తెమా నిర్వహణపై సమీక్ష



పరిగి రోడ్డులోని స్థలాన్ని పరిశీలిస్తున్న నాయకులు, ముస్లిం పెద్దలు

హిందూపురం: హిందూపురం పట్టణంలోని పరిగి రోడ్డు వద్ద 3, 4వ తేదీల్లో ఇస్తెమా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లతో పాటు సదుపాయలు కల్పించడానికి కృషిచేస్తామని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు గుడ్డంపల్లి వేణరెడ్డి తెలిపారు. సోమవారం నగరంలో ముత్తవల్లీలు, ముస్లిం పెద్దలు, నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఇస్తెమా నిర్వహణకు అవసరమైన లైటింగ్, నీటితో పాటు ఇతర సదుపాయల కల్పించడానికి సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి 'జగనన్న ఆరోగ్య సురక్ష '

అమరాపురం: మండలంలోని గ్రామ సచివాలయాల పరిధిలో మంగళవారం నుంచి ఏప్రిల్ 8వ తేదీ వరకూ రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మునిస్వామి తెలిపారు. జనవరి 2న అమరాపురం 2 గ్రామ సచివాలయం పరిధిలోని వీరాపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో, 9న హేమావతి -2 పరిధిలోని గుణేపల్లి ప్రాథమిక పాఠశాల, 23 జనవరి హుళికూరు 1 పరిధిలోని చిట్నడకు ప్రాథమిక పాఠశాల, 30న హేమావతి 1 కెంకెర ప్రాథమిక పాఠశాలలో శిబిరాలు ఉంటాయన్నారు.

అగళి: మండల పరిధిలోని ఆర్‌జీ పల్లి సచివాలయ పరిధిలో మంగళవారం వైద్యాశాఖ ఆధ్వర్యంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రవి ప్రసాద్ తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

లక్ష్యాలను నిర్దేశించుకోవాలి



కేక్ కట్ చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీ మోహన్ అధ్యక్షతన అధ్యాపకులు, విద్యార్థినుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. నూతన సంవత్సరంలో విద్యార్థినులు ఉత్తమమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.

సందడిగా న్యూఇయర్ వేడుకలు



వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సమన్వయకర్త దీపికకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు



మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో తిప్పేస్వామిని సన్మానిస్తున్న నాయకులు



ఎమ్మెల్యే శంకరనారాయణను గజమాలతో సత్కరిస్తున్న గోరంట్ల వైఎస్సార్‌సీపీ నాయకులు

నూతన సంవత్సర వేడుకలు సందడిగా జరిగాయి. హిందూపురం, పెనుకొండ, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని ఆలయాలు, చర్చీలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రార్థనా మందిరాల్లో ఆదివారం అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. ఆలయాల్లో స్వామివార్లను భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకొని ఏడాది అంతా మంచి జరగాలని పూజలు చేశారు.

- చర్చీల్లో అర్ధరాత్రి నుంచే ప్రత్యేక ప్రార్థనలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ప్రజాప్రతినిధులు, అధికారుల ఇళ్ల వద్ద సందడి

హిందూపురం: నూతన సంవత్సరంలో నియోజకవర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి. అన్నిరకాలుగా అభివృద్ధి చెందాలి' అని ఆకాంక్షిస్తున్నామని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయం వద్ద వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలోని హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల నుంచి పెద్దసంఖ్యలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుభిక్ష పరిపాలన సుదీర్ఘంగా కొనసాగాలని రాష్ట్ర ప్రజలందరూ బలంగా కోరుకుంటున్నారని చెప్పారు. మరోసారి ఆయన సీఎం కావడం ఖాయమన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో చిలమత్తూరు నాయకులతో పాటు సోమగట్ట, కోడూరు సింగిల్ విండో సొసైటీ క్యాలెండర్‌ను సమన్వయకర్త టీఎన్ దీపిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిలమత్తూరు ఎంపీపీ పురుషోత్తంరెడ్డి, సింగిల్‌విండో సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

ఆగ్రోస్ కార్యాలయంలో..

హిందూపురం: జగనన్న పాలనలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్ అన్నారు. హిందూపురంలోని ఆగ్రోస్ చైర్మన్ కార్యాలయంలో నవీన్‌నిశ్చల్ నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులకు పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. నవీన్‌నిశ్చల్‌కు కార్యకర్తలు, సోషల్ మీడియా కార్యకర్తలకు స్మార్ట్ వాచ్‌లు పంపిణీ చేశారు.

పరిగిలో...

పరిగి:నూతన సంవత్సర వేడుకలు సోమవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ సౌజన్యలక్ష్మీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రెవెన్యూశాఖ సిబ్బందికి పంచిపెట్టారు. దేవాలయాలతో పాటూ చర్చీల్లో క్రైస్తవులు నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలు జరుపుకున్నారు.

సోమందేపల్లి: మండల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామాల్లో కూడా కేక్ కటింగ్‌తో పాటు ఇళ్ల ముందు వివిధ రకాల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి ప్రజలు స్వాగతం పలికారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ విజయకుమార్ కేక్‌కట్ చేశారు.

అమరాపురం: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మండలంలోని వివిధ ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి, చోళమాంబదేవి, సిద్ధేశ్వరస్వామి తదితర ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి.

గుడిబండ: మండలంలోని కొంకల్లు గ్రామంలో వెలిసిన మల్లేశ్వరస్వామికి నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం తదితర పూజలు చేశారు. వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మహా మంగళారతి ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.

గోరంట్ల: మండల వ్యాప్తంగా సోమవారం ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. నూతన సంవత్సరంలో మంచి జరగాలని ప్రజలు దేవాలయల్లో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే చర్చీల్లో ప్రత్యేక పార్థనలు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కేక్‌లు కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు.

అందరూ సంతోషంగా ఉండాలి

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: నియోజకవర్గంలోని ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆకాంక్షించారు. సోమవారం పట్టణంలోని తన స్వగృహంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్‌కట్ చేశారు. అంతకు మునుపు ఎమ్మెల్యే పట్టణంలోని వివిధ దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ శాఖల అధికారులు ఎమ్మెల్యే ఇంటి వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆనందంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్సార్‌సీపీ ఘన విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు.



పరిగి మండలం శ్రీరంగరాజుపల్లిలో క్రీస్తు ప్రార్థనా మందిరంలో క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న క్రైస్తవులు

చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు

పెనుకొండ: పట్టణంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక సీఅండ్‌ఐజీ మిషన్ చర్చిల్లో పాస్టర్ ఫ్రాన్సిస్, బైబిల్ మిషన్ చర్చిలో పాస్టర్ సుధాకర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కిటకిటలాడిన కుంభకర్ణ ప్రాజెక్ట్

పెనుకొండ రూరల్: నూతన సంవత్సరం వేడుకల్లో భాగంగా కుంభకర్ణుడు ప్రాజెక్టు జనాలతో కిక్కిరిసింది. పట్టణ వాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివచ్చారు. పెద్ద చెట్లల మధ్య సేద తిరిగి విందు వినోదాలతో చిన్నారులతో సందడిగా గడిపారు.

మడకశిరరూరల్: మండలంలోని నీలకంఠాపురంలోని నీలకంఠేశ్వరస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం మాజీ మంత్రి ఎన్ రఘువీరారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనీలకంఠేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.



గుడిబండ: అలంకరణలో మల్లేశ్వరస్వామి



అలంకరణలో పేట వెంకటరమణస్వామి



వెంకటేశ్వరాలయంలో పూజలు చేస్తున్న అర్చకుడు



ఆగ్రోస్ చైర్మన్ నవీన్‌నిశ్చల్‌కు జ్ఞాపిక ఇస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, కౌన్సిలర్లు



సీఅండ్‌ఐజీ చర్చి ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్న దృశ్యం



సోమందేపల్లి: పోలీస్‌స్టేషన్‌లో కేక్ కట్ చేస్తున్న దృశ్యం



అమరాపురం: సిద్ధేశ్వరస్వామిని దర్శించుకుంటున్న భక్తులు



మడకశిర: చిన్నారితో కేక్ కట్ చేయిస్తున్న మాజీ మంత్రి రఘువీర



వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయకర్త వేణుగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా నాయకులు



వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డికి బొకే అందజేస్తున్న దృశ్యం



పెనుకొండలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న క్రైస్తవులు



పెనుకొండ: పర్యాటకులతో సందడిగా మారిన కుంభకర్ణ ప్రాజెక్టు



హిందూపురం: సాంస్కృతిక కార్యక్రమంలో బాలికల ప్రదర్శన

ఘనంగా ఎమ్మెల్యే శంకరనారాయణ జన్మదినం

పెనుకొండ: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని పెనుకొండ, గోరంట్ల, సోమందేపల్లి, రొద్దం, పరిగి మండలాలతో పాటు ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, జిల్లా అధికారులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే ఇంటి వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా పూలమాలలు, బొకేలతో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు మాలగుండ్ల రవీంద్ర, మాలగుండ్ల మల్లికార్జున, ఎంపీపీ గీత దంపతులు, జెడ్పీటీసీ శ్రీరాములు, వైఎస్సార్‌సీపీ కన్వీనర్లు బోయనరసింహ, నాగలూరుబాబు, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్ చైర్మన్ సునీల్, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ శంకరరెడ్డి, కౌన్సిలర్లు తయూబ్, సద్దాం, రఘునాథరెడ్డి, భాస్కర్‌నాయక్, మాజీ కన్వీనర్లు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటరాముడు, కోఆప్షన్ మెంబర్లు వెంకటరామిరెడ్డి, నేమతుల్లా, ముహీబా, తదితరులు పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ జేడీ శుభదాస్, డీడీ సత్యప్రకాష్, ఎంపీడీఓ శివశంకరప్ప, డీఎస్పీ హుస్సేన్‌పీరా, సీఐ రాజారమేష్ తదితరులు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.



అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

సామాజిక తనిఖీ బృందానికి సహకరించండి

రొళ్ల: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 17వ విడత సామాజిక తనిఖీ బృందం సభ్యులతో ఏపీఓ ఓబుళప్ప, డీఆర్పీ క్రిష్టప్ప తదితరులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి పథకంతో పాటు పంచాయతీరాజ్‌శాఖ, సామాజిక పింఛన్ భద్రత ఇతరాత్ర వాటి ద్వారా 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31వ తేదీలోపు జరిగిన 453 పనులకు గాను రూ.65.91 లక్షల ఖర్చు పెట్టామన్నారు. గ్రామస్థాయిలో ఏడాదిలో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందం వారు పరిశీలించి లోపాలు ఏమైన ఉంటే గుర్తించి బహిరంగా సభ ద్వారా అధికారుల ఎదుట చదివి వినిపించడం జరుగుతుందన్నారు. మంగళవారం రత్నగిరి, కాకి, హులికుంట, రొళ్ల వివిధ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అమలు తీరు, ఉపాధి పథకం ద్వారా చేపట్టిన పనులను తనిఖీ చేస్తామన్నారు. కూలీలు, రైతులు అన్ని విధాలుగా సహకరించాలని తెలిపారు.

రాముడి అక్షింతల పంపిణీ

హిందూపురం టౌన్: పట్టణంలోని గోకుల్‌నగర్, అనంతపద్మనాభ లేఅవుట్, కరెంట్ రంగప్ప లేఅవుట్‌లో రామ జన్మభూమి తీర్థ క్షేత్రం అయోధ్య రాముడిని అభిషేకించిన అక్షింతలను భక్తాదులకు అందజేశారు. ఈ సందర్భంగా మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్‌డైరెక్టర్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ అయోధ్యలో 22న శ్రీరాముని మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కొ ఇళ్ల ముందు ఐదు దీపాలు వెలిగించాలన్నారు. అనంతరం మోడల్‌కాలనీ వ్యాసరాయ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం నుంచి ప్రతి గడప గడపకూ బాలరాముడిని అభిషేకించిన అక్షింతలు రామమందిర చిత్రపటం, ఆహ్వాన కరపత్రాలను అందజేశారు.



అయోధ్య రాముడి అక్షింతల పంపిణీని ప్రారంభిస్తున్న దృశ్యం

పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలి

పెనుకొండ: పారిశుధ్య కార్మికుల సమ్మె వల్ల పారిశుధ్యం తరలింపు విషయంలో ఆలస్యం జరుగుతుంది. పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణభార్గవ్ తెలిపారు. కార్మికుల సమ్మెవల్ల చెత్తాచెదారం తరలింపునకు కొత్త కార్మికులను తీసుకున్నామని పేర్కొన్నారు. దీని వల్ల కొంత ఆలస్యం జరుగుతోందన్నారు. అలాగే చెత్తాచెదారం తరలింపునకు ట్రాక్టర్ 2 రోజులకు బదులు మూడు రోజులకోసారి వీధుల్లోకి వస్తుందన్నారు. ప్రజలు ఇళ్లలోని చెత్తను రోడ్డుపై వేయకూడదని, దుకాణాల యజమానులు సైతం దీన్ని గమనించాలన్నారు.

డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగంపై అవగాహన

మడకశిరరూరల్: మండల పరిధిలోని నీలకంఠాపురం, గోవిందాపురం గ్రామాల్లో సోమవారం ఏపీఎంఐపీ ఆధ్వర్యంలో డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకం, రాయితీ పథకాల పై అవగాహన కల్పించినట్లు ఎంఐ ఏఓ నరసింహులు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం రైతులకు సబ్సిడీతో అందించిన డ్రిప్ పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ డ్రిప్, స్ప్రింక్లర్ల వాడకం ద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటసాగు చేసి మంచి దిగుబడి పొందడానికి అవకాశం ఉందన్నారు. నీటి సౌకర్యం ఉన్న ప్రతిరైతూ డ్రిప్, స్ప్రింక్లర్లు ద్వారా సాగు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

పరిగి:మండల కేంద్రంలో నూతన సంవత్సర దినోత్సవాన్ని పురస్కరించుకుని యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. సోమవారం ఎమ్మార్సీ కేంద్రంలో ఈ కార్యక్రమం జరిగింది. ఎంఈఓలు లక్ష్మీదేవి, శేషాచలం చేతుల మీదుగా యూటీఎఫ్ క్యాలెండర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిలా ఆడిట్ కన్వీనర్ మహంతేష్, మండల గౌరవాధ్యక్షుడు బాబా ఫక్రోద్దీన్, ఉపాధ్యక్షుడు రాజు, ట్రెజరర్ సుల్తాన్, సభ్యులు శంకరప్ప, మూర్తి, ప్రదీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట



రొద్దం: మండల పరిధిలోని రాచూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో సోమవారం అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పండితులు హోమాలు, అర్చనలు, ప్రత్యేక పూజల నిర్వహించారు. అనంతరం మంత్రోచ్ఛారణ మధ్య తెల్లవారు జామున నూతన విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం

పెనుకొండ: పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ నాయకుడు రమేష్ తదితరులు సోమవారం ఎమ్మెల్యే శంకరనారాయణకు వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో సోమవారం కలసిన పారిశుధ్య కార్మికులు, సీఐటీయూ నాయకులు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కార్మికులను పర్మినెంట్ చేయాలి తదితర సమస్యలను వివరించారు. నాయకులు చిన్నవెంకటేష్, తిప్పన్న,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.